# వైభవంగా శ్రీభక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలు

## –ఐదు రోజుల పాటు జయంతి ఉత్సవాల నిర్వహణ



*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో శ్రీరాముడి అపరభక్తుడు శ్రీభక్త రామదాసు 392వ జయంతి ఉత్సవాలు శనివారం అంగరంగ వైభవంగా ప్రారంభించారు. శ్రీసీతారామచంద్రస్వామి ఆలయాన్ని నిర్మించిన అపర భక్తుడు

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం



భద్రాద్రి కొత్తగూడెం
ఆదివారం | 2 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 5




# ఎమ్మెల్సీ ఎన్నికలకు... కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి
- ఎన్నికల ప్రవర్తన నియమ వాళ్ళని పకడ్బందీగా అమలు చేయాలి
- ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ
- ఎమ్మెల్సీ ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ

*కొత్తగూడెం కలెక్టరేట్, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి )*

శాసనమండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఆదేశించారు.శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ , నిజామాబాద్ మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రులు, టీచర్స్ శాసన మండలి సభ్యుల స్థానానికి , ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిందని అన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలు చేయాలని, 24 గంటలు , 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యల పై రిపోర్ట్ అందించాలని అన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించిన హోర్డింగులు, గోడ రాతలు, జెండాలు, ప్రకటనలు తొలగించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి

మిగతా 2 లో...




# జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -XI

## 40 మంది బాలకార్మికులకు విముక్తి : జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 1 ( ప్రజాజ్యోతి )*

బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడంలో భాగంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ –XI కార్యక్రమం సత్ఫలితాన్ని ఇస్తుంది. ఈ విడుతలో జిల్లా వ్యాప్తంగా 40 మంది బాలలను గుర్తించి వారి తల్లిదండ్రుల వద్దకు చేర్చడానికి జిల్లా వ్యాప్తంగా ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాన్ని అన్ని శాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ శనివారం ఒక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ స్మైల్ విజయవంతం కోసం జిల్లాలో 05 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడం

మిగతా 2 లో...

# ఇద్దరు మావోయిస్ట్ పార్టీ దళసభ్యుల లొంగుబాటు

3 లో..






# కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తే ఎన్నో ఉపయోగాలు

*కొత్తగూడెం కలెక్టరేట్ , ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి )*

ఆధునిక సమాజంలో మట్టి పరికరాలు, వాటి వినియోగం ప్రతి మానవునికి ఎంతో అవసరం, సైన్స్ సహజ సిద్ధమైన ఉత్పత్తుల అవసరం ఇప్పుడు ఒక ప్రాముఖ్యతను సంతరించుకుంటుంది, ఈ నేపథ్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టారు, ప్రస్తుత తరుణంలో వాతావరణ సమతుల్యాలు, కాలుష్య ప్రభావం పెరుగుతున్న క్రమంలో మట్టి పరికరాలపై అవగాహన కల్పించుకోవడం ప్రధానం, కాలుష్య రహిత సమాజం కోసం మార్పులు తీసుకురావడం పట్ల ఎంతో హర్షనీయమైంది, మట్టితో ఇటువంటి పరికరాలు, నిర్మాణాలు తయారు చేయవచ్చు అని అంశాలపై ప్రత్యేక శిక్షణ ఇప్పించడం నిరుద్యోగ యువతకు కూడా ఎంతో దోహదపడుతుంది, నాటి సమాజంలో ఆహార పద్ధతులు వంటకాలు చేసుకునే పాత్రలు మొదలు మంచినీటి కొండల వరకు మట్టితో ఎంతో నాణ్యతతో చేసుకొని వాడుకునే వాళ్ళు, ప్రధానంగా ఇండ్ల నిర్మాణ గోడలను మట్టిని జిగటగా చేసి పూర్వకాలంలో ప్రతి ఒక్కరూ వాడే వాళ్ళు, మట్టితో కట్టిన గోడలు వలన ఖర్చు కూడా తక్కువ అయ్యేది, ఇంటి గోడలు కూడా గట్టిగా ఉండడంతో పాటు ఎంతో చల్లదనాన్ని కూడా ఇచ్చే విధంగా ఉండేది, మట్టి ఇటుకలు

మిగతా 2 లో...

## జిల్లాలో ఆపరేషన్ స్మైల్ -XI

(మొదటి పేజీ తరువాయి...)

జరిగిందని తెలియజేశారు. ఇందులో భాగంగా జనవరి 1 నుండి 31 వరకు నెల రోజుల పాటు ఆపరేషన్ స్మైల్ –XI కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఇందులో 40 మంది బాలకార్మికులను గుర్తించామని తెలిపారు. ఇందులో 33 మంది మగ పిల్లలు, ఏడుగురు బాలికలను వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందని స్పష్టం చేశారు. జిల్లా వ్యాప్తంగా చిన్న పిల్లలను పనిలో పెట్టుకున్న 27 మంది వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత మనందరిపైన ఉన్నందున, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా కృషి చేయాలని, ఎవరైనా బాలలను పనిలో పెట్టుకున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి పోలీసు వారికి సమాచారం అందించాలని కోరారు. ఆపరేషన్ స్మైల్ –XI లో భాగంగా బాల కార్మికులను వారి తల్లిదండ్రులకు అప్పగించిన ప్రత్యేక బృందాల సభ్యులను ఈ సందర్భంగా ఎస్పీ అభినందించారు.

## కాలుష్య రహిత సమాజం కోసం కృషి చేస్తే ఎన్నో ఉపయోగాలు



(మొదటి పేజీ తరువాయి...)

తయారీ వినియోగంలోకి వచ్చాయి, మట్టితో ఇటుకలను తయారు చేసి వరి పొట్టుతో కాల్చి గోడల నిర్మాణానికి వాడేవాళ్లు, ఈ ఇటుకలను కూడా ప్రత్యేకమైన మట్టితో తయారు చేసేవారు, ఇప్పుడు మట్టి పరికరాల వాడకంపై దృష్టి సాధించడం అవగాహన కల్పించడం అనేది నేటి సమాజానికి ఎంతో అవసరం, అదేవిధంగా సాంప్రదాయ ఎక్సర్సైజ్ కోసం వెదురు గదతో ఎన్నో ఉపయోగాలు ఉంటాయంటున్నారు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, తక్కువ ఖర్చుతో ఈ ప్రాంతంలో దొరికే వెదురు లేదా జమాయిల్ కర్ర మట్టి కుండతో గదా తయారీతో కూడా ఉపాధి దొరికే అవకాశం ఉంటుందన్నారు. వాటి యొక్క ఉపయోగాలు కలెక్టర్ సాంప్రదాయ గద వ్యాయామాన్ని ప్రాచుర్యం చేస్తూ యువత శారీరక దారుఢ్యాన్ని పెంపొందించేందుకు ఉపాధి అవకాశాలను సృష్టించేందుకు కలెక్టర్ జితేష్ పీ పాటిల్ మరొక వినూత్న కార్యక్రమాన్ని చేపట్టారు, ఇందులో భాగంగా శరీర దారుఢ్యం వ్యాయామం ద్వారా శరీర ధృడత సమతౌల్యం శక్తి పెరుగుతుందన్నారు, పర్యావరణ రహితం, వెదురు( బ్యాంబు) లేదా స్థానికంగా లభించే జామాయిల్ కర్ర మట్టి కుండలతో తక్కువ ఖర్చుతో గదలను తయారు చేసుకోవచ్చు అని చెప్తున్నారు, ఉపాధి అవకాశాలు ఈ గదా తయారీ ద్వారా యువతకు స్వయం ఉపాధి అవకాశాలు ఎన్నో కలుగుతాయి అన్నారు, జిల్లా కలెక్టర్ స్వయంగా శనివారం వెదురు కర్రతో కొండకు మర్చి దానిద్వారా ఎక్సర్సైజు యువతకు చూపించి ఎన్నో మేలుకొవలు కల్పించారు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ప్రజల కోసం అందుబాటులో ఉంటూ అన్ని సమస్యలను పరిష్కరించడమే కాక యువతకు, మహిళలకు, గిరిజన ప్రజలకు, అన్ని రంగాల వారికి ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టడంతో పాటు, వివిధ గ్రామాలలో ఆయన ప్రత్యేకంగా పర్యటిస్తూ మునగ ఆకుపై ,మట్టి తయారీ వస్తువులపై, నేడు వెదురు కర్రతో ఎన్నో ఉపయోగాలు గురించి ప్రజలకు వివరిస్తూ ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టేందుకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయమని చెప్పవచ్చు.

# ఎమ్మెల్సీ ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

(మొదటి పేజీ తరువాయి...)



నిబంధనలను పూర్తి స్థాయిలో అమలు చేయాలని అన్నారు. శాసనమండలి ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేయడం జరుగుతుందని , ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ల స్వీకరణ, ఫిబ్రవరి 11న స్క్రూట్ ని, ఫిబ్రవరి 13 లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి తుది ఓటర్ల జాబితా తయారు చేయాలని, పెండింగ్ లో ఉన్న టీచర్స్, పట్టభద్రుల ఓటరు దరఖాస్తులను పరిశీలించి ఫిబ్రవరి 7 లోపు పరిష్కరించాలని సీఈఓ అధికారులకు ఆదేశించారు. ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ప్రతి జిల్లాలో ఎంసి ఎంసి కమిటీలను వెంటనే ఏర్పాటు చేసి పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మీడియాలలో వచ్చే ప్రసారాలను పరిశీలించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కట్టుదిట్టంగా జరగాలని, ఎక్కడా ఎటువంటి అలసత్వం ఉండటానికి వీలు లేదని అన్నారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించి అక్కడ అవసరమైన వసతులు కల్పించాలని, ఫిబ్రవరి 27న ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా అవసరమైన ఏర్పాట్లు చేసే సన్నద్ధంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సమయంలో ప్రచారానికి అవసరమైన అనుమతులను నిబంధనలను ప్రకారం జారీ చేయాలని అన్నారు. ఎన్నికల సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించేందుకు మాస్టర్ ట్రైనర్లను గుర్తించాలని తెలిపారు. బ్యాలెట్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లకు అనువైన ప్రదేశాలను ఎంపిక చేయాలని, ఎన్ని జంబో బ్యాలెట్ నార్మల్ బ్యాలెట్ బాక్సులు ఉన్నాయో సరి చూసుకోవాలని అన్నారు. ప్రతి పోలింగ్ కేంద్రంకు ప్రిసైడింగ్ అధికారి, 3 పోలింగ్ అధికారులు ఉండే విధంగా సిబ్బందిని గుర్తించాలని అన్నారు. శాసన మండలి సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయలేని మారుమూల ప్రాంతాల్లో పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించ వచ్చని అన్నారు. ఎన్నికలు విధులు నిర్వహించే సిబ్బందికి సర్టిఫికెట్లు జారీ చేసి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అకౌంటింగ్ బృందాలు, ఎంసిసి బృందాలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, వీ.ఎస్.టి , వీ.వి.టి మొదలగు బృందాలను వెంటనే ఏర్పాటు చేయాలని తెలిపారు. పట్టభద్రులు, ఉపాధ్యాయుల కలిపి 1000 దాటని చోట కామన్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని అన్నారు. ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10 వరకు నామినేషన్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని, ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ జిల్లాల పట్టభద్రులు టీచర్స్ స్థానాలకు సంబంధించిన నామినేషన్ కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లో, ఉమ్మడి నల్గొండ ఖమ్మం వరంగల్ టీచర్స్ స్థానానికి సంబంధించిన నామినేషన్ నల్గొండ కలెక్టరేట్లో స్వీకరించడం జరుగుతుందని, దీనికి అనుగుణంగా అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్ మాట్లాడుతూ , జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 23 పోలింగ్ కేంద్రాల పరిధిలో 1949 మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. దీనిలో పురుషులు1038 మరియు మహిళలు 911 మంది ఉన్నారని తెలిపారు. ఎన్నికల కమిషన్ తుది జాబితా అనంతరం ఉపాధ్యాయ ఓటర్ నమోదు దరఖాస్తులు 108 ఉన్నాయని, అందులో 47 ఆమోదించబడినవని,27 దరఖాస్తులు తిరస్కరించబడిన అని తెలిపారు. అధికారుల వద్ద 34 ఉపాధ్యాయుల ఓటర్ నమోదు దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, వీటిని పరిశీలించి సకాలంలో పంపించడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళికు సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, సి పి ఓ సంజీవరావు, ఎన్నికల సూపర్డెంట్ ధార ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీభక్తరామదాసు 392వ జయంతి ఉత్సవాలు

(మొదటి పేజీ తరువాయి...)

శ్రీభక్తరామదాసు జయంతిని ప్రతిఏటా ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ. శనివారం నుంచి ఐదు రోజులపాటు శ్రీచక్ర సిమెంట్స్, ఆలయ అధికారులు సంయుక్తంగా ఈ జయంతి ఉత్సవాలను వైభవంగా నిర్వహించనున్నారు. తొలి రోజు భక్తరామదాసు చిత్రపటంతో పాటు వాగ్గేయకారుల చిత్రపటాలతో, రామనామ సంకీర్తనలతో గిరిప్రదక్షిణ చేశారు. అనంతరం గోదావరిలో ప్రత్యేక పూజలు చేసి పవిత్ర గోదావరి జలాన్ని తీసుకువచ్చి భక్తరామదాసు విగ్రహానికి అభిషేకం చేశారు. అనంతరం శ్రీచక్ర సిమెంట్ అధినేత భక్తరామదాసుకు పట్టువస్త్రాలు సమర్పించారు. ఆలయం నుంచి చిత్రకూటమండపంలోకి స్వామివారి ఉత్సవమూర్తులను ఊరేగింపుగా తీసుకువచ్చి సభా ప్రాంగణంలో వేంచేసిన భక్తరామదాసు రచించిన కీర్తనలను ఆలపించారు. ఆలయ ఈవో రమాదేవి జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ప్రముఖ సంగీత విద్వాంసులు, ప్రఖ్యాత వాయిద్య కళాకారులు ఆలపించిన రామదాసు నవరత్న కీర్తలను భక్తి పారవశ్యంతో గాయనీ, గాయకులు ఆలపించారు. అదిగో భద్రాద్రి గౌతమి ఇదిగో చూడండి... పలుకే బంగారమాయెనా కోదండపాణి వంటి రామదాసు నవరత్న కీర్తనలను ఆలపించి అందరినీ మైమరిపించారు. తెలుగు, తమిళ రాష్ట్రాల నుంచి ప్రఖ్యాత సంగీత విద్వాంసులు, కళాకారులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ ఉత్సవాలు ఐదు రోజుల పాటు సంగీత విద్వాంసులు, కళాకారుల సమక్షంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, అర్చకులు పాల్గొన్నారు






# ఇద్దరు మావోయిస్ట్ పార్టీ దళ సభ్యుల లొంగుబాటు

*కొత్తగూడెం క్రైమ్, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి)*




నిషేధిత సీపీఐ మావోయిస్ట్ పార్టీకి చెందిన ఇద్దరు దళ సభ్యులు శనివారం లొంగిపోయారని జిల్లా పోలీస్ యంత్రాంగం ఓ ప్రకటనలో తెలిపారు. వీరిలో ఒకరు ఏరియా కమిటీ సభ్యుడు మడివి ఉంగ అలియాస్ నగేష్ కాగా మరొకరు మరకం సుక్కి అలియాస్ రోషిణి ఉన్నారు. మడివి ఉంగ 2015 లో ఆర్పీసి పాలగూడెం, బాలల సంఘంలో చేరి 2018 వరకు పనిచేసారని, ప్రస్తుతం ఏసీఎంగా పదోన్నతి పొంది పామేడు ఏరియా కమిటీలో పనిచేస్తున్నాని. ఇతనిపై 04 లక్షల రూపాయల రివార్డ్ కూడా వున్నట్లు తెలిపారు. మరొకరు మడకం సుక్కి అలియాస్ రోషిణి 2018 లో పువర్తి ఆర్పిసి బాలల సంఘంలో చేరి ప్రస్తుతం ఏఒబి కట్ ఆఫ్ ఏరియా కమిటీలో పనిచేసున్నదని తెలిపారు.గత కొంతకాలంగా నిషేదిత సీపీఐ మావోయిస్ట్ పార్టీ ఆదివాసీ ప్రజలలో ఆదరణ, నమ్మకం కోల్పోయి, కాలం చెల్లిన సిద్ధాంతాలతో పాటుగా కమిటీలను ఏర్పాటు చేసి బలవంతపు వసూల్లే లక్ష్యంగా పనిచేస్తూ, ఏజెన్సీ ప్రాంత అభివృదిని అడ్డుకుంటూ, ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని భావించి అమాయకపు ఆదివాసి ప్రజలను భయ భ్రాంతులకు గురి చేస్తున్నారనే విషయాలను గ్రహించి వీరిరువురు లొంగిపోయారని పేర్కొన్నారు. సాధారణ జీవనం గడపాలనుకునే మావోయిస్టు పార్టీ సభ్యులు వారి కుటుంబ సభ్యుల ద్వారా గానీ, స్వయంగా గానీ, తమ దగ్గరలో గల పోలీస్ స్టేషన్లో లేదా జిల్లా ఉన్న తాధికారులను సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. లొంగిపోయిన దళ సభ్యులకు జీవనోపాధితో పాటు పునరావాసం కలిపించడం కోసం ప్రభుత్వం తరుపున అందవలసిన అన్ని రకాల ప్రతిఫలాలను అందించడానికి జిల్లా పోలీసు యంత్రాంగం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

## ఏసిపి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి శివమూర్తి లకు మాతృ వియోగం



*కొత్తగూడెం ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి )*

ఏసిపి సబ్బతి విష్ణుమూర్తి, సీనియర్ విలేకరి సబ్బతి శివమూర్తిల తల్లి సబ్బతి మంగాయమ్మ అనారోగ్యంతో శుక్రవారం కన్నుమూశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడులోని స్వగృహంలో ఆమె పార్థివదేహానికి డీజేయూ జిల్లా కన్వీనర్ సీమకుర్తి రామకృష్ణ, కో కన్వీనర్ లు చెంగపొంగు సైదులు, అఫ్జల్ పఠాన్, అభ్యుదయ కళాసేవాసమితి అధ్యక్షులు మద్దెల శివకుమార్, రిపోర్టర్ మురళి కృష్ణ తదితరులు పూలమాల వేసి నివాళులర్పించారు.

## గిరిజనసంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలి





*టేకులపల్లి, ఫిబ్రవరి 01,ప్రజాజ్యోతి :*

అనాదిగా వస్తున్న గిరిజన సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాల్సిన అవసరం ఉన్నదని విద్యాశాఖ అధికారి వెంకటేశ్వరచారి అన్నారు. సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో శనివారం టేకులపల్లి మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కల్చరల్ మీట్ వర్క్ షాప్ నిర్వహించి డిఈఓ జ్యోతి ప్రజ్వలన చేసి ఈ కార్యక్రమన్ని ప్రారంబించారు. ఈ సందర్భంగా డిఈవో మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా ఐదు జిల్లాల్లో ఎంపిక చేసిన ఐదు పాఠశాలలో ఈ కల్చరల్ కార్యక్రమం నిర్వహించారు.అందులో మన జిల్లాలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల టేకులపల్లి ఎంపిక అయిందని వారు తెలిపారు.ఇక్కడి విద్యార్థులు చదువులోనే కాకుండా ఆటల్లో పాటల్లో ముందు ఉన్నారని మెచ్చుకున్నారు.గిరిజన సంప్రదాయాలు,ఆచార వ్యవహారాలు,కళలు అంతరించి పోకుండా ప్రభుత్వం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టిందని వారు తెలిపారు.గిరిజన పెద్దలు పూర్వీకులు మనకు అందించిన సాంప్రదాయాలను ముందు తరాలకు అందిద్దామని వారు తెలిపారు.విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయి. అలాగే గిరిజన వేషధారణ కట్టుబాట్లు కళ్లకు కట్టినట్లుగా పెయింటింగ్స్ వేశారు. ఈ సందర్భంగా దీనికి విశేష కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు మెరుగు శ్రీనివాస్ నీ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారి నాగ శేఖర్, ఎంఈఓ జగన్, సతీష్ కుమార్, సైదులు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 88 శాతం ఉత్పత్తి సాధించిన ఇల్లెందు ఏరియా

*ఇల్లెందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:*



సింగరేణి ఇల్లెందు ఏరియాకు జనవరి నెలలో 4.30 లక్షల టన్నులకు గాను 3.79 లక్షల టన్నుల బొగ్గుతో 88 శాతం ఉత్పత్తి సాధించినట్లు ఏరియా జియం వీసం కృష్ణయ్య తెలిపారు. శనివారం ఓ ప్రకటనలో ఉత్పత్తి వివరాలను వెల్లడించారు. జనవరి నెలలో 1.61 లక్షల టన్నుల బొగ్గు రైల్వే, 0.84 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా, ఆర్సిహెచ్పి ద్వారా 1.19 లక్షల టన్నులతో 3.64 లక్షల టన్నుల బొగ్గు రవాణా చేయడం చేసినట్లు పేర్కొన్నారు. ఏరియాకు కేటాయించిన వార్షిక బొగ్గు లక్ష్యం 30.73 లక్షల టన్నులకు గాను 36.81 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 120 శాతంతో అన్ని ఏరియాల కంటే ప్రథమ స్థానంలో ఉందన్నారు. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు జియం అభినందనలు తెలిపారు.

## డి బ్లాక్ నుండి బాడీ లారీలకు బొగ్గు ఇవ్వాలి



*ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:*

ఇల్లందు ఏరియా డి బ్లాక్ నుండి బాడీ లారీలకు బొగ్గు ఇవ్వాలని ఏఐటియుసి, టియుసిఐ ఆధ్వర్యంలో శనివారం ఏరియా జియం వీసం కృష్ణయ్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి యండి. నజీర్ అహ్మద్, టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు షేక్ యాకుబ్ షావలి, ఏఐటియుసి జిల్లా నాయకుడు దేవరకొండ శంకర్ లు మాట్లాడుతూ రెండు సంవత్సరాల నుండి ఉపాధి లేక కార్మికులు వలస పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇల్లందు సింగరేణి జెకె 5 ఓసి డి బ్లాక్, వే బ్రిడ్జి వద్ద 72 మంది కాటా కార్మికులు పని చేస్తున్నారని పేర్కొన్నారు. ఇల్లందులో బొగ్గు లేకపోవడం వలన కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. జియం చొరవ చూపి డి బ్లాక్ నుండి బొగ్గు యాక్షన్ లో పెడితే షిఫ్ట్ రెండు లారీలు లోడ్ ఇస్తే కార్మికులకు ఉపాధి కలుగుతుందన్నారు. జియం సానుకూలంగా స్పందించి మార్చి వరకు ఇల్లందులో బాడీ లారీలకు బొగ్గు ఇచ్చే విధంగా బొగ్గు యాక్షన్ లో పెడతామని తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బంధం. నాగయ్య, పాయం. వెంకన్న, నెల్లి కొమరయ్య, షేక్. యాకుబ్ పాషా, వెంకన్న కృష్ణ, సైదులు తదితరులు పాల్గొన్నారు

## ట్రైకర్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి

*పాల్వంచ, ఫిబ్రవరి 01(ప్రజా జ్యోతి ):*



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం పాండురంగాపురం లో సమావేశం నిర్వహించడం జరిగింది,సేవ లాల్ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు భద్రు నెయక్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజయంతి ఫిబ్రవరి 15 నాడు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి,గోర్ బోలి భాషను అసెంబ్లీలో తీర్మానించాలి,ఎస్టీ కార్పొరేషన్ నిధులు 2020–21,2021–22 సంవత్సర ట్రైకర్ బడ్జెట్ నిధులు గత బిఆర్ఎస్ ప్రభుత్వం నిధులు కేటాయించినప్పటికీ లబ్ధిదారులకు సబ్సిడీ రాలేదు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎస్టీ కార్పొరేషన్ సబ్సిడీ నిధులు విడుదల చేయాలి,ఫిబ్రవరి 7 అసెంబ్లీ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పదవిని లంబాడి సామాజిక వర్గానికి కేటాయించాలి భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో గిరిజనులకు ప్రత్యేక ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చెయ్యాలి.

## ఖాజా గౌస్ ఆధ్వర్యంలో ముమ్మర ప్రచారం

*ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:*



ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా శనివారం ఢిల్లీ కాంగ్రెస్ అభ్యర్థి, మాజీ ముఖ్యమంత్రి షీలా దిక్షిత్ కుమారుడు సందీప్ దిక్షిత్ విజయాన్ని కాంక్షిస్తూ ఐఎన్టియుసి సెంట్రల్ కమిటీ కార్యదర్శి, ఆల్ ఇండియా అసంఘటిత కార్మికులు, ఉద్యోగుల కాంగ్రెస్ (కెకెసి) రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎన్నికల కో – అబ్జర్వర్ యండి. ఖాజా గౌస్ మోహినుద్దీన్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ అసెంబ్లీ స్థానం నుంచి కాంగ్రెస్, ఆప్, బీజేపీ ముఖ్యమంత్రి అభ్యర్థులు బరిలో నిలిచారని పేర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీలో కాంగ్రెస్ అభ్యర్థి సందీప్ దీక్షిత్ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఢిల్లీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీని ఆదరించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఢిల్లీ ఓటర్లు ఆప్, బిజెపి పార్టీలను నమ్మే స్థితిలో లేరని, కాంగ్రెస్ ను ఓట్లు వేసి అందరిస్తారన్నారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో సైతం ఆయన పాల్గొన్నట్లు పేర్కొన్నారు.

## స్కానింగ్ కేంద్రాలు చట్టప్రకారం నిర్వహించాలి

*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి ):*

అల్ట్రాసౌండ్ స్కానింగ్ కేంద్రాలు చట్టప్రకారం నిర్వహించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ చైతన్య సూచించారు. డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు శనివారం భద్రాచలంలో అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లను సందర్శించి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లు నిర్వహించే సిబ్బంది ఎఫ్ ఫారంలో రికార్డులు నమోదు చేయాలని, నమోదు చేసిన ఎఫ్ ఫారం సకాలంలో వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయానికి పంపాలని, గర్భస్త లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే పీసీపీఎన్ డీటీ యాక్టు ప్రకారం కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



## బాలికలు ఆత్మవిశ్వాసంతో ఎదగాలి

### హాస్టల్ విసిట్లో జిల్లా జడ్జి భానుమతి



*జూలూరుపాడు,ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి)*

మండల పరిధిలోని పడమట నరసాపురం ఏ జి హెచ్ ఎస్ బాలికల ఎస్టిహాస్టల్ లో శనివారం నిర్వహించిన న్యాయ అవగాహన కార్యక్రమంలో జిల్లా న్యాయ సహకార సంస్థ కార్యదర్శిన్యాయమూర్తి జి.భానుమతి ముఖ్య అతిథిగ పాల్గొని ప్రసంగించారు. బాలికల ప్రాథమిక హక్కులైన పౌష్టికాహారం, విద్య లాంటివి సరిగా అందేలా చూడాలని తెలిపారు. లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం ద్వారా బాలికలు అన్ని రంగాల్లో ఉన్నతంగ రాణిస్తారని అన్నారు. కాలం చాలా విలువైనదని విద్యార్థినులు పట్టుదల, సమయస్ఫూర్తితో ఉన్నత లక్ష్యాలతో అత్యున్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. మానసిక బలంను సాధించడం వల్ల ప్రతికూల పరిస్థితులను సైతం అధిగమించే ఆత్మస్థైర్యము మనలో ఉంటుందన్నారు. దైనందిన జీవితంలో విద్యార్థులు ప్రతిరోజు ఒక గంట సేపు క్రీడల పట్ల ఆసక్తి కనబరచాలని తద్వారా శారీరకంగా మరియు మానసికంగ ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని తెలిపారు. జీవితానికి తొలిమెట్టు మానసిక ఆరోగ్యమని ఇది బాగుంటేనే మనలో ఆత్మవిశ్వాసం వెన్నంటే ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది మెండు రాజమల్లు, అసలు వెల్ఫేర్ ఆఫీసర్ తార తదితరులు పాల్గొన్నారు.

## విగ్రహ శంకుస్థాపనకు పూజలు

### అతిథిగా ఎమ్మెల్యే రామదాసు నాయక్



*జూలూరుపాడు, ఫిబ్రవరి 1( ప్రజా జ్యోతి )*

మండల పరిధిలోనిపాపకొల్లు గ్రామంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి పూజలు చేసి సింకుస్థాపన వైరా నియోజవర్గ శాసనసభ్యులు గౌరవనీయులు మాలోత్ రాందాస్ నాయక్ గారు , మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు లేళ్ల వెంకట రెడ్డి గారు, మరియు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ , మండల నాయకులు, చౌడం నరసింహారావు, రామ్ శెట్టి నాగేశ్వరరావు, వేల్పుల నరసింహారావు, రాంబాబు, నున్న కృష్ణయ్య గారు, కొల్లిపాక వెంకటేశ్వర్లు, తోట శ్రీను, రామ్ శెట్టి రాంబాబు, కొదమూరి కోటేశ్వర రావు, భూక్యాప్రము, రొకటి రంగారావు, పాపిన్ని జనార్దన్ రావు, వెంకట్ నారాయణ, మిరియాల కిరణ్ కుమార్, బాబూలాల్ కమిటీ సభ్యులు, మసులు పెద్దలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పోలవరం ఎత్తు పెంచితే భద్రాద్రి కి ముంపు ప్రమాదం

### కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలి

### – సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి ):*



పోలవరం ఎత్తు పెంచితే భద్రాద్రి కి ముంపు ప్రమాదం అని,కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వెనక్కి తీసుకోవాలని సిపిఎం భద్రాచలం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ మేరకు అయన మాట్లాడుతూ గతంలో 39.28 మీటర్లు ఎత్తులో నీటి నిల్వ ఉండే విధంగా ఉన్న ప్రాజెక్టు డిజైన్ ను ప్రస్తుతం 41.15 మీటర్ల ఎత్తున నీటి నిల్వ ఉండే విధంగా ఆమోదం తెలిపిందని, దానికి అనుగుణంగా పోలవరం వ్యయం అంచనా పెంచిందని, ఇది భద్రాచలం ప్రాంతానికి ముంపు ప్రమాదం పెరిగే అవకాశం ఉందని అన్నారు. పోలవరం బ్యాక్ వాటర్ తో భద్రాచలం ముంపు పై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో తక్షణమే రీ సర్వే చేయించాలని ఆయన పేర్కొన్నారు.

# క్షయ వ్యాధిపై అవగాహన అవసరం

*టేకులపల్లి, ఫిబ్రవరి 01, ప్రజాజ్యోతి :*



క్షయ వ్యాధిపై ప్రజలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా విద్యార్థిని విద్యార్థులకు ఉందని డాక్టర్ కంచర్ల వెంకటేష్ అన్నారు. ఆయన మాట్లాడుతూమూడు వారాలకు మించి దగ్గు ఉంటే అది క్షయ వ్యాధి కావొచ్చని , అవగాహన కలిగి ,జాగ్రత్తలు విద్యార్థిని, విద్యార్థు లకు పాటించాలన్నారు. టీబీ వ్యాధి ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందని, దగ్గు, తుమ్మడం, ఉమ్మి వేయడం ద్వారా గాలిలో కలుస్తుందన్నారు. క్ష య వ్యాధి నిర్ధారణ అయితే రోగికి ఆ రు నెలలు మందులు ఉచితంగా ప్రభు త్వం అందిస్తామన్నారు. క్షయ వ్యాధి మందులను క్రమం తప్పకుండా ఆరు నెలలు వాడితే పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమం లో వైద్యాధికారులు డాక్టర్ గోపిలాల్ ,డాక్టర్ మహమ్మద్ సుమయ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వజ్జా పార్వతి, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఇల్లం దు టీబి యూనిట్ అధికారి శంకర్, మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవైడర్ ధరణి , సూపర్వైజర్ నాగుబండి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ సునీత, ఏఎన్ఎంలు రమాకుమారి,వెంకటరమణ, హెడ్మాస్టర్ అమర్ సింగ్ ,కిషోర్ సింగ్ ,నాగేశ్వరరావు, తారాబాయి,పమిడిద్దిరా జు, బాలరాజు,హేము ,మోతిలాల్, రమాదేవి , రవి, వెంకటేశ్వర్లు ,సైదు లు, జానకి, లక్ష్మీనారాయణ ,రాంబా బు ,మంగమ్మ, హరిదాసు ,ఝాన్సీ రాణి, బాల, విజయశాంతి పాల్గొన్నారు.

# పిఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర కమిటీ ఎన్నిక

*ఇల్లందు, ఫిబ్రవరి 1, ప్రజాజ్యోతి:*



పిఎస్సిడబ్ల్యూయు రాష్ట్ర కమిటీని శనివారం కామ్రేడ్ చంద్ర కృష్ణమూర్తి ట్రస్ట్ భవన్లో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ (టియుసిఐ) రాష్ట్ర రెండవ మహాసభలో ఎన్నుకున్నారు. రాష్ట్ర గౌరవ అధ్యక్షునిగా మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, అధ్యక్షునిగా ఎస్. కె. యాకూబ్ షావలి, ప్రధాన కార్యదర్శిగా తోకల రమేష్, ఉపాధ్యక్షులుగా ఆర్ మధుసూదన్ రెడ్డి (మణుగూరు), సహాయ కార్యదర్శిగా పెద్ద బోయిన సతీష్ (కొత్తగూడెం), కోశాధికారిగా సివై పుల్లయ్య (సత్తుపల్లి), ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పాయం వెంకన్న (ఇల్లందు), శరత్ (సత్తుపల్లి), కార్యవర్గ సభ్యులుగా కొయ్యడ శంకర్, సంజీవరెడ్డి, పులిపాక రాజేందర్, మాట్ల సమ్మయ్య, దేవి, జానీ, అశోక్, రాజశేఖర్, మరియా, చంద్రశేఖర్, శంకర్, కొత్తపల్లి రఘు, సంజీవ్ లతోపాటు మొత్తం 21 మంది సభ్యులతో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు యాకుబ్ షావలి మాట్లాడుతూ వాటర్ సప్లై డిబ్లాక్, బెల్ట్ క్లీనింగ్ కార్మికుల 5 నెలల జీతాలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కెటిసి పైప్ లైన్ డి బ్లాక్ బెల్ట్ క్లీనింగ్ టెండర్లను పిలిచి ఉపాధి కల్పించాలన్నారు. కార్మికుల వేతనాల పెంపుదలకై సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న సింగరేణి క్వార్టర్లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలని డిమాండ్ చేశారు. గైర్హాజరు పేరుతో విధిస్తున్న పెనాల్టీలను వెంటనే రద్దు చేయాలని, ప్రతి నెల 7వ తారీకు వేతనాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని, నర్సరీ సులభ్, సింగరేణి వే బ్రిడ్జి, కోల్ లారీ లోడింగ్ అన్లోడింగ్, కోల్ ట్రాన్స్పోర్ట్, సోలార్, లాంటి తదితర సెక్షన్లకు సీఎం పిఎఫ్ కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వేతనాల పెంపుదలకై తదితర సమస్యల పరిష్కారానికి సింగరేణి వ్యాప్తంగా అన్ని విభాగాల కాంట్రాక్టు కార్మికులు సమ్మెకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నాయకులు పాల్గొన్నారు.

## క్షయ రహిత భద్రాద్రి దిశగా పనిచేయాలి

### –డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్

*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి ):*



దేశంలో క్షయవ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంయుక్త భాగస్వామ్యంతో నిర్వహిస్తున్న 100 రోజుల ముమ్మర కృషి కార్యక్రమం నిక్షయ్ షివర్ లో భాగంగా డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్ క్షయవ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ బాలాజీతో కలిసి క్షయ వ్యాధి నివారణ కేంద్రంలో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో మాట్లాడుతూ క్షయవ్యాధి రహిత భద్రాద్రిగా పనిచేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న నిక్షయ షివిర్ ల్యాబ్ రిపోర్టులను, రికార్డులను తనిఖీ చేసి క్షయ వ్యాధి నివారణ పని తీరుపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో క్షయ వ్యాధి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## కార్మికులు, వ్యవసాయ కార్మికులు, రైతుల అనుకూల కేంద్రం బడ్జెట్ ను ప్రవేశపెట్టాలి

### – సిఐటియు ఆధ్వర్యంలో నిరసన

*భద్రాచలం టౌన్, ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి ):*

శనివారం పార్లమెంటులో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టనున్న బడ్జెట్లో వ్యవసాయ కార్మికులు, కార్మికులు,రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ఆయా వర్గాలకు కేటాయింపులు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి డిమాండ్ చేశారు.కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ కార్మికులకు, రైతులకు, కార్మికులకు అనుకూలమైన ప్రతిపాదనలు చేయాలని కోరుతూ అంబేద్కర్ సెంటర్లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కార్మిక చట్టాలను రద్దుచేసి కేంద్రం తీసుకువచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మిక సంక్షేమానికి ప్రత్యేక నిధి కేటాయించాలని,ఉపాధి హామీ పథకానికి కేటాయింపులు పెంచాలని, రైతాంగానికి కనీసం మద్దతు ధర కల్పించే విధంగా చట్టం తీసుకురావాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్పొరేట్ ప్రయోజనాలను కాపాడుతూ సామాన్య ప్రజల జీవితాలను గాలి వదిలేస్తున్న కేంద్ర ప్రభుత్వం గత ఎన్నికల్లో చావు దెబ్బ తగిలిందని ఈసారైనా ప్రజల ఆగ్రహాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజా అనుకూలమైన బడ్జెట్ను ప్రవేశపెట్టాలని అన్నారు. దేశవ్యాప్తంగా కార్మిక కర్షక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నేరు ఈ నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ నాయకులు అజయ్ కుమార్, రాము మరియు కార్మికులు పాల్గొన్నారు.



# నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు

**నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎరువుల విత్తనాల వ్యాపారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ అన్నారు.**



*టేకులపల్లి, ఫిబ్రవరి01,(ప్రజాజ్యోతి :*

నకిలీ విత్తనాలు, ఎరువులు విక్రయించి రైతులను మోసం చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, ఎరువుల విత్తనాల వ్యాపారులు రాష్ట్ర వ్యవసాయ శాఖ నిబంధనలకు లోబడి విక్రయాలు చేపట్టాలని టేకులపల్లి సిఐ తాటిపాముల సురేష్ అన్నారు. విత్తనాలు అధిక ధరలకు విక్రయించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ ఇటీవల టేకులపల్లి మండలంలోని చంద్రుతండా పంచాయతీ పరిధిలో 52 మంది రైతులు ఓ కంపెనీ సీడ్ మొక్కజొన్న విత్తనాలను వేశారని తెలిపారు. వీరికి కొందరు ఎకరానికి 60వేలు ఇస్తామని, రైతు లను నమ్మపలికారు. రైతులు ఆ మోసగాళ్ల ఇచ్చిన మొక్కజొన్న విత్తనాలు వేసి 15 రోజు ల వరకు మొలకెత్తకపోవడంతో రై తులు విక్రయించిన వారిని అడగగా వారి సమాధానం పంట మొత్తం దు న్నేసి మరల వేయాలని విక్రమించినవారు సూచించారని అన్నారు. దీం తో రైతులు మోసపోయమని తెలిసి చంద్రు తండా పంచాయతీ పరిధిలో ని రైతుల టేకులపల్లి పోలీస్ స్టేషన్లో టే కులపల్లి మండలానికి చెందిన లక్కినే ని సురేందర్, భూక్యా రాజేష్(రాజు) మరికొంద రిపై రైతులు ఫిర్యాదు చే యగా వారి పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. టేకులపల్లి మండలంలోని చంద్రు తండా పంచాయతీలో శనివా రం మండల వ్యవసాయ అధికారి అ న్నపూర్ణ రైతులకు అవగాహన క ల్పించారు. గుర్తింపు పొందిన విత్తనాలను మాత్రమే వేయాలని , నకిలీ విత్తనాలు వేసి రైతులు మోసపోకూడదని ఏవో తెలిపారు. చంద్రు తండాకు చెందిన రైతులు మాకు జరిగిన అన్యాయానికి న్యాయం చేయాలని కోరారు. మ రి ఇంకెవరు ఏ వ్యాపారులు ఈ విత్తనాలు అమ్మే ధైర్యం చేయకూడదని రై తులు పోలీసు ఉన్నత అధికారులను కోరారు.

# ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక విలువ ప్రతిపక్ష నాయకులకు లేదు

**ఏడాదిలో జరిగిన అభివృద్ధిని చూపిస్తా**

**వాస్తవాల కోసం బహిరంగ చర్చకు సిద్ధం**

**కాంగ్రెస్ పార్టీ ములకలపల్లి మాజీ మండల అధ్యక్షుడు పెటేటి నరసింహారావు**



*ములకలపల్లి, ఫిబ్రవరి 01, (ప్రజాజ్యోతి:*

కాంగ్రెస్ పార్టీ దయ కార్యకర్తల కృషితో పదవులు అనుభవించి స్వలాభాల కోసం పార్టీలు మారిన ప్రతిపక్ష నాయకులు మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, మాజీ జెడ్పీటీసీ సున్నం నాగమణి, ప్రతిపక్ష నాయకులకు ప్రజాపాలనను విమర్శించే నైతిక విలువలు లేవని కాంగ్రెస్ పార్టీ ములకలపల్లి మాజీ మండల అధ్యక్షుడు పెటేటి నర్సింహారావు అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజాపాలన సాగుతున్నదని, సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మండలంలో ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు ను చూసి ఓర్వలేక అవాకులు చవాకులు పెలుతున్నారన్నారు. కాంగ్రెస్ దయతో గెలిచి ఎమ్మెల్యే అయిన మెచ్చా నాగేశ్వరరావు స్వలాభం కోసం పార్టీ మారి నేడు కాంగ్రెస్ పార్టీని విమర్శించే స్థాయి ఆయనకు లేదన్నారు. సంవత్సర కాలంలో ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. రాజకీయ స్వలాభం కోసం రాజకీయ గురువు నారా చంద్రబాబు నాయుడు అని వాడు కొని కేసీఆర్ కు అమ్ముడుపోయి గులాబీ కండువా కప్పుకున్నారని, ఆయన గెలుపుకోసం కష్ట పడ్డ కాంగ్రెస్, తెలుగుదేశం, మిత్రపక్షాల నాయకులపై కేసులు పెట్టించిన చరిత్ర మాజీ ఎమ్మెల్యే మెచ్చాది అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీలో ఉండి జెడ్పిటిసి గా గెలిచిన మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి 10 సంవత్సరాలు పార్టీలో ఉండి నియోజకవర్గంలో గ్రూపులు తయారు చేసారే తప్ప ఆమెవల్ల పార్టీ కి వచ్చిన లాభం లేదని, ఎమ్మెల్యే టికెట్ ఆశించి టికెట్ రాకపోతే సరికి గులాబీ కండువా కప్పుకోని అమ్ముడు పోయిన చరిత్ర నాగమణి కె దక్కుతుందని అన్నారు. ప్రతి పక్ష నాయకులు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, కాంగ్రెస్ పార్టీ పథకాలకు పైసలు నిల్ అని మాట్లాడటం సరైన పద్ధతి కాదన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో మండల వ్యాప్తంగా అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిందన్నారు. పదేళ్లలో బీఆర్ ఎస్ ఏమి చేసింది, ఏడాదిలో కాంగ్రెస్ ఏమి చేసిందో నిరూపించడానికి బహిరంగ చర్చకు సిద్ధం, గా ఉన్నామని, సవాల్ విసిరారు. ప్రతిపక్ష నాయకులు స్థలం , వేదిక చెపితే వాస్తవాలను ప్రజలకు అర్థం అయ్యేలా వివరిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాలకుర్తి రత్నభూషణం, కొప్పుల రాంబాబు, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పాలకుర్తి సుమిత్, ఎస్సి సెల్ మండల అధ్యక్షుడు పాలకుర్తి రవి, తదితరులు పాల్గొన్నారు.

# రామయ్యను దర్శించుకున్న తెగ ఆర్గనైజింగ్ సెక్రటరీ

*భద్రాచలం ,ఫిబ్రవరి 1(ప్రజాజ్యోతి ):*



భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామిని తెలంగాణ గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం (తెగ) ఆర్గనైజింగ్ సెక్రటరీ బానోత్ పాపాలాల్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు .ముందుగా రామయ్య ను దర్శించుకొని మొక్కులను చెల్లించారు .అనంతరం లక్ష్మీ తయ్యారు అమ్మ ,హనుమాన్ లను దర్శించుకున్నారు .

## పాలు , ప్రొటీన్ పౌడర్లు వితరణ



*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి )*

భద్రాచలం పట్టణంలోని శిశుగృహను భద్రాచలం జడ్జి శివనాయక్ శనివారం సందర్శించారు. అక్కడ పసిపిల్లలను చూసి మనసు చలించిన ఆయన వారి బాగోగులు చూస్తున్న నిర్వాహకులు, సిబ్బందిని అభినందించారు. పసిపిల్లల సౌకర్యార్థం 10 పాలపౌడర్, 20 ప్రొటీన్ పౌడర్ డబ్బాలను నిర్వాహకులకు అందజేశారు. సాధ్యమైనంతవరకు ప్రతినెలా పిల్లల అవసరాల నిమిత్తం సౌకర్యాలు కల్పించేలా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు సత్యనారాయణ, ఎస్.సతీష్, బి.శారద, డి.సంధ్య, ఎస్.మల్లేష్, డిప్యూటీ డీఎంహెచ్వో చైతన్య పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు స్వర్ణ తులసి పూజలు



*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి ఆలయంలో స్వామివారి ఉత్సవమూర్తులకు శనివారం అర్చకులు స్వర్ణతులసి పూజలు జరిపారు. తెల్ల వారుజామున ఆలయ తలుపులు తెరిచి సుప్రభాతం పలి కి ఆరాధన, అరగింపు, సేవాకాలం, నిత్యహోమాలు, నిత్యబలిహరణం తదితర నిత్యపూజలు చేశారు. అనంతరం స్వామివారి నిత్యకల్యాణమూర్తులను బేడా మండపానికి తీసుకువచ్చి నిత్యకల్యాణం నిర్వహించారు. కల్యాణంలో పాల్గొన్న దాతలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

## భద్రాద్రి రాముడిని దర్శించిన భక్తులు 2.72 లక్షలు

*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి ):*

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామివారి దేవస్థానంలో స్వామివారిని ఈ ఏడాది జనవరిలో 2,72,335 మంది దర్శించుకున్నట్లు ఆలయ ఈవో రమాదేవి శనివారం తెలిపారు. అయితే గత ఏడాది జనవరిలో 2,74,864 మంది దర్శించుకున్నారని అప్పటికీ ఇప్పటికీ 2 వేల మందికి పైగానే అదనంగా భక్తులు దర్శించుకున్నట్లు తెలిపారు.

## తెలంగాణకు నిరుపయోగ బడ్జెట్ : రావులపల్లి

*భద్రాచలం, ఫిబ్రవరి 1 (ప్రజాజ్యోతి )*



కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ లో ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ కు నిరుపయోగ బడ్జెట్ అని తెలంగాణకు గుండు సున్నా మిగిలిందని బీఆర్ఎస్ నియోజకవర్గ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ అన్నారు. శనివారం కేంద్ర బడ్జెట్ పై ఆయన మాట్లాడుతూ రెండు జాతీయ పార్టీలు తెలంగాణాలో 16 పార్లమెంట్ స్థానాలు గెలిచి తెలంగాణ ప్రయోజనాలు కాపాడటంలో విఫలమయ్యాయని, ప్రజలు నమ్మి జాతీయ పార్టీలకు పార్లమెంట్ ఎన్నికలలో పట్టం కడితే కనీసం పార్లమెంట్ లో తెలంగాణ ప్రయోజనాల పట్ల మాట్లాడటం కూడా కరవైందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రయోజనాలను కేంద్రం విస్మరించిందని విమర్శించారు.